RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 342 - పేజీలు : 8- వెల : రూ : 3- గురువారం 2 , మే 2024

## హై లైట్స్

### వైసీపీకి పొలిటికల్ హాలిడే ప్రకటించాలి : పవన్‌కల్యాణ్



అమరావతి -వాస్తవ తెలంగాణ : అన్నపూర్ణ రాష్ట్రంగా వెలుగొందే ఆంధ్రప్రదేశ్‌లో క్రాప్ హాలిడేగా ప్రకటించిన వైసీపీకి పొలిటికల్ హాలిడే ప్రకటించే సమయం ఆసన్నమయ్యిందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కోనసీమ జిల్లా మండపేటలో బుధవారం నిర్వహించిన వారాహి విజయయాత్రలో ఆయన మాట్లాడారు. వ్యవసాయంలో రాయితీలు తీసేసిన వైసీపీకి రైతులు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. జగన్ పాలన నుంచి ఏపీకి విముక్తి కల్పించాలన్నదే కూటమి లక్ష్యమని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి దళారుల దోపిడీ అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు వచ్చే నిధులను జగన్ దారి మళ్లించి ఇతర పథకాలకు వాడుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ధాన్యం పండించే రైతులకు లాభాలు లేవని గంజాయి పండించే వారికి దండిగా లాభాలు వస్తున్నాయని విమర్శించారు. గంజాయి పండించే వైసీపీ నాయకులకు ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వంద రోజుల్లోనే గంజాయి గూండాలను ఉక్కుపాదంతో నలిపేస్తామని హెచ్చరించారు. వైసీపీ అవినీతి కోటలు బద్దలు కొట్టి ప్రజల భవిష్యత్‌ను కాపాడుతామని అన్నారు.

### అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు -విజయసాయిరెడ్డి



అమరావతి -వాస్తవ తెలంగాణ :ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు లోక్‌సభ వైసీపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నాయుడి నుంచి మొదలు ఇతర టీడీపీ నేతలు అందరూ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖపట్నంలో భూములు ఆక్రమించానని తనపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను వేంకటేశ్వరస్వామి భక్తుడిని అని.. వెంకన్న మీద ప్రమాణం చేసి చెబుతున్నా.. విశాఖలో ఒక్క సెంటు భూమి కూడా ఆక్రమించలేదని స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసీపీకి ద్రోహం చేసి టీడీపీలో చేరారరని విజయసాయి రెడ్డి మండిపడ్డారు. కోటంరెడ్డి ప్రజాసేవ మరిచి దందాలకు అలవాటు పడ్డారని ఆరోపించారు. కోటంరెడ్డి లాంటి వ్యక్తికి ఓటేస్తే ప్రశాంతత ఉండదని హెచ్చరించారు.

### ఏపీలో వైఎస్ జగన్ పార్టీకే మా మద్దతు- అసదుద్దీన్ ఓవైసీ



అమరావతి - వాస్తవ తెలంగాణ : ఏపీలో జరుగుతున్న లోక్‌సభ, శాసనసభ ఎన్నికలపై ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కులను కాపాడుతున్న సెక్యూలర్ నాయకుడని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియాతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జగన్‌కు తమ మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అవకాశవాది అని ఆరోపించారు. విశ్వసనీయత లేని రాజకీయ నాయకుడని విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన ర్యాలీలో, ముస్లిం జనాభా పెరుగుదలపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఏపీలో ఎన్డీయే అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను తొలగించేందుకు వెనుకాడబోదని ఆరోపించారు.

**అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**



## కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : కేటీఆర్



హైదరాబాద్ -వాస్తవ తెలంగాణ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక పక్షపాతి అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కార్మికులకు అండగా నిలిచినట్టే.. భవిష్యత్‌లోనూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిరుద్యోగులను కేసీఆర్ మంచిగా చూసుకున్నాడు. 20,455 వీఆర్ఏలను క్రమబద్ధీకరించాం. 25 వేల ఔట్ సోర్సింగ్ విద్యుత్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాం. 5 వేల మంది పీఏసీఎస్ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీని అమలు చేసింది కేసీఆర్. 3,974 మంది సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా నియమించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేశారు. సింగరేణి లాభాల్లో 20 శాతం వాటా కార్మికులకు ఉండేది. కానీ కేసీఆర్ వచ్చిన తర్వాత లాభాల్లో 32 శాతం వాటా ఇచ్చారు. అంతేకాకుండా అంగన్‌వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు, సెర్ప్ ఉద్యోగులకు, జీహెచ్ఎంసీలో పారిశుద్ధ్య కార్మికులకు కేసీఆర్ జీతాలు పెంచారని కేటీఆర్ గుర్తు చేశారు. ఇదే మోదీ రైతుల ఆదాయం డబుల్ చేస్తాన్నాడు. కానీ చేయలేదు. ప్రపంచ కుబేరుల జాబితాలో 2014లో 609వ స్థానంలో ఉన్న అదానీ ఇప్పుడు 2వ స్థానానికి ఎగబాకిండు. ఆయన సంపద లక్షల రెట్లు పెరిగింది. దీనికి కారణం మోదీనే. కార్పొరేట్లను పట్టించుకున్నడు కానీ కార్మికులకు మోదీ, ఆయన ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఏం చేశారో చెప్పే దమ్ము కూడా ఆ నేతలకు లేదు. గట్టిగా మాట్లాడితే జై శ్రీరాం అంటరు. దేవుడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం తగదు. శ్రీరాముడు అందరివాడు. లంగలకు, దొంగలకుఓట్లు వేయమని శ్రీరాముడు చెప్పలేదు. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ప్రజల తరపున పోరాటం చేస్తాం. ఎంపీ ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటించాం. ఈ ఎన్నికల్లో 12 సీట్లు గెలిపిస్తే రాబోయే సంవత్సర కాలంలో తెలంగాణ రాజకీయాలను కేసీఆర్ శాసిస్తారని, మళ్లీ తెలంగాణలో గులాబీ జెండా ఎగరబోతదని కేటీఆర్ అన్నారు.

## ప్రజల ఆశీస్సులే నాకు శ్రీరామరక్ష.. సీఎం జగన్



అమరావతి - వాస్తవ తెలంగాణ :జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగుతాయి.. గతంలో ఎప్పుడూ జరగని విధంగా రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం.. లంచాలు, వివక్ష లేని పాలన అందించాం.. చంపితే ఏమవుతుంది అంటూ.. చెడు చేయాలని కొందరు కోరుకుంటున్నారు.. ప్రజల ఆశీస్సులే నాకు శ్రీరామరక్ష.. అంటూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు రైతు రుణమాఫీ చేశారా ? డ్వాక్రా రుణాల బకాయి తీర్చారా ? సూపర్ సిక్స్‌ను నమ్మొచ్చా అంటూ సీఎం జగన్ తనదైన శైలిలో విపక్షాలపై విరుచుకుపడ్డారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో సీఎం జగన్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సభకు వైసీపీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు తన జీవితకాలంలో ఏ రోజు పేదలకు మంచి చేయలేదన్నారు. అలాంటి వ్యక్తి మళ్లీ కొత్త కొత్త మేనిఫెస్టోలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. 2014లోనూ ఇదే కూటమి ముఖ్యమైన హామీలు అంటూ ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిందన్నారు సీఎం జగన్. అయితే వాటిలో ఏ ఒక్క అంశాన్ని కూడా అమలు చేయలేదన్నారు.

## ఇల్లందులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఘనస్వాగతం



భద్రాద్రి కొత్తగూడెం -వాస్తవ తెలంగాణ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర 8వ రోజు కొనసాగుతోంది. నిన్న కొత్తగూడెంలో కొనసాగిన కేసీఆర్ బస్సు యాత్ర.. ఇవాళ మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతోంది. ఇల్లందులో అడుగుపెట్టిన కేసీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. నియోజకవర్గం పరిధిలోని టేకులపల్లి వద్ద కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. మహిళలు మంగళ హారతులిస్తూ కేసీఆర్ బస్సు యాత్రకు స్వాగతం పలికారు.

## న్యాయపరంగా పోరాటం చేస్తాం'..



### నోటీసులపై స్పందించిన సీఎం రేవంత్..

హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : ఢిల్లీ పోలీసుల నోటీసులపై పీసీసీ లీగల్ సెల్ నేతలు సమాధానం ఇచ్చారు. సీఎంకు ఇచ్చిన నోటుసులపై కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యులు నాలుగువారాల గడువును కోరారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి మన్నే సతీష్‌తోపాటు నవీన్, శివకుమార్, అస్మా తస్లీమ్‌లకు కూడా రెండు వారాల గడువు కోరారు. సాంకేతికపరమైన అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసుకునేందుకు ఈ రెండు వారాలు గడువు కోరినట్లు తెలుస్తోంది. అలాగే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా లోక సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో పీసీసీ అధ్యక్షుడు, సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా కొనసాగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో చాలా బిజీగా ఉండడంతో ఇవాళ విచారణకు రాలేమని వివరణ ఇచ్చింది పీసీసీ లీగల్ సెల్. సీఎంకు ఇచ్చిన నోటుసులపై హాజరయ్యేందుకు నాలుగువారాల గడువును కోరినట్లు తెలిపారు సీఎం రేవంత్ తరఫు న్యాయవాది సౌమ్య గుప్తా. దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ ప్రస్తుతం ఐఎఫ్ఎస్ఓ ఢిల్లీ పోలీసుల ముందు హాజర్యయ్యేందుకు సిద్దంగా లేనట్లు తెలుస్తోంది. దీనికి కారణం అన్ని రాష్ట్రాల్లో సీఎం రేవంత్ స్టార్ క్యాంపెయినర్‌గా ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ సోషల్ మీడియా పోస్టు కేసులో న్యాయపరంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అందుకే తగిన గడువు కోరినట్లు తెలుస్తోంది. ఇక రేవంత్?కు నోటీసులు ఇవ్వడానికి ప్రధాన కారణం అమిత్ షా చేసిన ఎన్నికల ప్రచారంలోని వీడియోగా చెబుతున్నారు పోలీసులు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లన్నీ తొలగిస్తామంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నట్లుగా ఒక వీడియో తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం కలకలం రేపింది. తెలంగాణలోని సిద్దిపేటలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ రంగంలోకి దిగింది. ఈ ఫేక్ వీడియోపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై స్పందించిన పోలీసులు సీఎం రేవంత్?తో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులను విచారించాలని నిర్ణయించింది.

## తెలంగాణలో నిప్పుల వాన..!

### జగిత్యాల జిల్లాలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ :తెలంగాణలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం నుంచే ఎండలు మండుతుండడంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఎండలకు తోడు

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి





ఉప్పల్, మే 01 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ రామంతాపూర్ ప్రధాన రహదారి లో మండవ ఫౌండేషన్ సహకారంతో ఎన్ఎస్ఎల్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ ఎలక్షన్ రెడ్డి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎండాకాలంలో బాటసారులకు దాహార్తి తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ముదురుతున్న ఎండల వల్ల ప్రజలకు దాహార్తి తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్, ఎన్ ఎస్ ఎల్ ఇన్ఫ్రా జనరల్ మేనేజర్ మధుబాబు, అడ్మిన్ మేనేజర్ రాధాకృష్ణ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాదేశ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం



**–ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

కాప్రా, మే1 (వాస్తవ తెలంగాణ):మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బుధవారం లో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదని విమర్శించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏ పథకం అమలు చేయడం లేదని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మైనార్టీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్రుద్దిన్, మహేష్ గౌడ్ , ఏ ఎస్ రావు నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి తాజవుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం



**– కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**

రామంతపూర్, మే 1 ( వాస్తవ తెలంగాణ ): రానున్న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రామంతపూర్ డివిజన్ లో అన్ని బూతులలో ప్రచారం జోరుగా సాగుతుంది. ప్రచారం కార్యక్రమంలో భాగంగా 254, 255,256 బూత్ ల అధ్యక్షులు, కోఆర్డినేటర్లు రేవు నరసింహ కురుమ, బుర్ర రాజేశ్వర్,బొడ్డుపల్లి ఆనంద్, గుండె బిక్షపతి ల ఆధ్వర్యంలో పాత రామంతపూర్ లో కనివిని ఎరుగని రీతిలో ప్రచారం సాగింది. ముఖ్య అతిథులుగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రచారంలో పాల్గొని ప్రతి ఇంటికి తిరుగుతూ దేశంలో నరేంద్ర మోడీ చేసిన కార్యక్రమాల గురించి ఓటర్లకు చెప్పుతూ నరేంద్ర మోడీ ని, మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగినది. కార్యక్రమంలో రామంతపూర్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు, ముత్తినేని జగదీష్ , గడ్డం సాయి కిరణ్, వళ్ళపు జగన్ యాదవ్, మామిల్ల నంద కిషోర్ యాదవ్, వేముల వెంకట్ రెడ్డి, రాపోల్ మహేందర్,పడిగం నాగేష్, పెరిక బద్రీనాథ్, వంగాల సంతోష్ గుప్తా, బైగల్ల భరత్, రామంతపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్ల మంగా గౌడ్, వీణ, అరుణ, స్వర్ణ షిండే,సుధారాణి, ప్రేమలత, శారద వారితోపాటు కార్యకర్తలు మహిళా సోదరీమణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా







**– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, మే 1 ( వాస్తవ తెలంగాణ న్యూస్): కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు మేడే సందర్భంగా మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో భవన నిర్మాణ కార్మిక సంఘం , పెయింటర్ సంఘం , కార్మిక సేవా సంఘం వారి ఆధ్వర్యంలో తాపీ, పెయింటర్ కార్మికులు, పారిశుధ్య కార్మికులతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి నాతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కార్మికులుగా మీకున్న సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఆ దిశగా నా సహా సహకారాలు పూర్తిగా మీకు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, భూపతి అశోక్, సాయి కుమార్, శివాజీ, నవీన్ గౌడ్, పూస రమేష్, బాబు, చిన్న దుర్గయ్య, కత్తుల రాజ్ కుమార్, కొయ్యడ జయపాల్, నరహరి, కరుణాకర్, మౌల, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, మరియు వివిధ పార్టీల నాయకులు, కార్మిక నాయకులు, పారిశుధ్య మరియు ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు

# నేడు రామంతపూర్ లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ రోడ్ షో



**– బండారు వెంకట్రావు రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు**

రామంతపూర్, మే 1( వాస్తవ తెలంగాణ ): పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా 2 వ తేదీ గురువారం సాయంత్రం 6:00 గంటలకు రామంతపూర్ డివిజన్ లో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ రోడ్డు షో నిర్వహిస్తున్నట్లు రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు తెలిపారు. ఈ రోడ్ షో పాత రామంతాపూర్ సర్కిల్ నుండి ప్రారంభమై కృష్ణ హోటల్, ప్రిన్స్టన్ కాలేజ్, నెహ్రూ నగర్ బద్ది పోచమ్మ దేవాలయం సర్కిల్, నుండి ఇందిరానగర్ జెండా సర్కిల్ చేరుకుంటుంది. అక్కడ అభ్యర్థి ఈటెల రాజేందర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్ , ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి , ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవ సాని బాలచందర్ , రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన పాల్గొని ప్రసంగిస్తారని బండారు వెంకట్రావు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రోడ్ షోను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ గడపగడపకు ప్రచారం





నాచారం, మే 1( వాస్తవ తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల ప్రకారం ప్రతిరోజు ఉదయం సాయంత్రం డివిజన్లోని గడపగడపకు కెసిఆర్ నాయకత్వంలో 9:30 సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకెళ్తూ నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ పాదయాత్ర నిర్వహించారు. బుధవారం భవాని నగర్ లో అన్ని వీధుల్లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్రలో డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని నాచారం డివిజన్లో అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకు తీరుతామని వెల్లడించారు. తాము నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని కార్పొరేటర్ వెల్లడించారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి






**–ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి**



కాప్రా, మే 1 ( వాస్తవ తెలంగాణ ): మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డ , బి జె ఆర్ కాలనీ లో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఏ ఎస్ రావు డివిజన కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏ.ఎస్ .రావు డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ ,మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి ,రాఘవ రెడ్డి ,అంజి రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ,అజీద్ ,భూపాల్ రెడ్డి ,లింగం ,నర్సింహ ,అల్లూరయ్య ,భవాని ,శివ ,బాషా ,సృజన ,సుబ్బయ ,సునీత ,అనిల్ ,ఉష ,రవి ,అంబికా ,భాగ్య ,ప్రభావతి ,మాధవి పాల్గొన్నారు

# రైతు సోదరులారా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపిద్దాము



**రైతును రక్షించుకుందాం, దేశాన్ని కాపాడుకుందాం**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తెలంగాణ రైతు సోదరులారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను గెలిపించుకొని రైతులకు సుస్థిర పాలన అందించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు అన్నారు. బుధవారం ఉదయం తూప్రాన్ లోనీ శివ శివాని ఫంక్షన్ హాల్ లో మామిండ్ల కృష్ణ ముదిరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపిద్దాము అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లోకి తెచ్చుకొని రైతును రక్షించుకుందాం, దేశాన్ని కాపాడుకుందాం అని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు తెలిపారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం 50 శాతం సాగుకు సహాయం అందిస్తున్నామని పేర్కొంటూ 10 ఏళ్లుగా కాలయాపన చేస్తూ రైతులకు బిజెపి ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర రైతుల గురించి పట్టించుకోనీ బి.అర్.ఎస్ కు ఓటు అడిగే హక్కు లేదని, కేంద్రంలో బిజెపి రైతులను మోసం చేసినందున అధికారం కోల్పోవడం ఖాయం అని అన్నారు. దేశ వ్యాప్తంగా రైతుల బ్రతుకుల గురించి పట్టించుకోనీ బిజెపి నీ మళ్ళీ ఎందుకు గెలిపించాలని రైతులు ఒకే మాట మీద ఉన్నారని, అలాంటప్పుడు బిజెపి, బి.అర్.ఎస్ లను ఓడించి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ తో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్తులను గెలిపించాలని కోరారు. రైతుల ఆదాయం 2022 నుంచి రెట్టింపు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఒక్క చర్య కూడా చేపట్టలేదని బిజెపి పాలన ను దుయ్యబట్టారు. రైతులు పండించిన పంట కు సరైన ఎం.ఎస్.పి ధర నిర్ణయించలేదు, చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. పంట నష్టం జరిగి రైతు నష్టపోతే నష్టపరిహారం కానీ పంట భీమా కల్పించిన పాపన పోలేదని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ను వ్యవసాయ పనులకు అనుసంధానం చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో బి.అర్.ఎస్ పార్టీ అధికార దాహం తో రైతు వ్యతిరేక విధానాలతో నిలువు దోపిడీకి గురయ్యారని పేర్కొంటూ మరోవైపు ప్రాజెక్టులు, కాల్వలని, అభివృద్ధి పనులనీ అవసరాలకు మించి పేదల భూముల్ని గుంజుకొని మార్కెట్ రేటు లో సగం కంటే తక్కువ ఇచ్చి పోలీసులచే కేసులు పెట్టించీ, లాఠీ దెబ్బలు కొట్టించి భయ బ్రాంతులకు గురి చేసి రైతులను రోడ్డు మీదికి ఇడ్చిన బి.అర్.ఎస్ కు గుణపాఠంచెప్పి ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టానికి 10 వేలు పరిహారం ఇస్తానని హామీ ఇచ్చారనీ, ఆగస్టు పదిహేను న రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు కాబట్టి తెలంగాణ రైతులు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం టి.పి.సి.సి అధికార ప్రతినిధి స్పోక్స్ మెన్ పల్లే రాంచందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన్ సాగించిన బి.అర్.ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒక్కటే అని మన భవిష్యత్ గురించి, పిల్లల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీ తో గిలిపించాలని కోరారు. అనంతరం మామిండ్ల కృష్ణ మాట్లాడుతూ తాను రైతు కుటుంభం నుంచి వచ్చి రైతు బిడ్డ గా అనేక కష్ట నష్టా లో పాలై ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. రైతుల కష్టాలు తొలగాలంటే బిసి ముద్దు బిడ్డ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రక్షణ సమితి అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు, టి.పి.సి.సి అధికార ప్రతినిధి పల్లే రాంచందర్ గౌడ్, మామిండ్ల కృష్ణ ముదిరాజు, కౌన్సిలర్ పల్లేర్ల రవీందర్ గుప్త, కుమ్మరి రఘుపతి, బోల్లు నాగులు ముదిరాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మంచి కోరే అభ్యర్థులను ఎన్నుకోండి : ప్రచారంలో విజయసాయి, ఆదాల వెల్లడి.




నెల్లూరు (ఇదినిజం బ్యూరో ఇంచార్జ్ ):ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల ప్రయోజనం ప్రతి గడపకు చేరి, ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని నెల్లూరు ఎంపి వైసీపి అభ్యర్థి విజయసాయి రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు మనకు ఏ ప్రభుత్వం మంచి చేస్తుంది, ఎవరు మన మేలుకోరే అభ్యర్థి అని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. రానున్న ఐదేళ్ల కాలంలో 24 డివిజన్లోని అన్ని ప్రాంతాలలో ఇప్పుడు కంటే అధికంగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు. తాను ఇన్చార్జిగా ఉన్న సమయంలోనే ఈ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందని ఆ విషయాన్ని స్థానిక ప్రజలు గుర్తించి వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి తదితరులకు 24వ డివిజన్లోని ఆర్డిటి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ తదితర ప్రాంతాల ప్రజలు అపూర్వ ఘనస్వాగతం పలికారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి 24వ డివిజన్ నుంచి స్థానిక ప్రజల్లో స్వచ్ఛందంగా తరలివచ్చి అభిమాన నాయకులకు ఆత్మీయ స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పైన ఉన్న అభిమానంతో, ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని పెద్ద సంఖ్యలో ఎన్నికల ప్రచారానికి స్వచ్ఛందంగా విచ్చేసిన 24వ డివిజన్లోని ఆయా ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఎన్నికల ప్రచారానికి స్వచ్ఛందంగా విచ్చేసిన ప్రజల్ని ఉద్దేశించి ఎంపీ విజయసాయి రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వారి వారి అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తు పైవేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేసేందుకు లోకల్ మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందని, ఆ దిశగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం తోపాటుగా మిగిలిన అన్ని నియోజకవర్గాలను సమగ్ర అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, బివి రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వర రెడ్డి, 24 డివిజన్ ఇన్చార్జిలు నీళ్ల సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రెండో విడత ఈవీఎంల ర్యాండమైజేషన్.




నెల్లూరు, మే 1(ఇదినిజం ప్రతినిధి ): సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండో విడత ఈవీఎంల రాండమైజేషన్ ను కేంద్ర ఎన్నికల పరిశీలకులు నితిన్ సింగ్ బదారియా పర్యవేక్షణలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ నిర్వహించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో రెండో విడత ఈవీఎంల రాండమైజేషన్ చేపట్టారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఉదయగిరి, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కందుకూరు, కావలి, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను ఆన్లైన్ ప్రక్రియలో ర్యాండమైజేషన్ చేసి కేటాయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లవన్న, ఈవీఎంల నోడల్ అధికారి పద్మాదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ అధికారులు సుబ్రహ్మణ్యం, మధుసూదన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు



**విక్రమ్ అన్న గెలుపు ద్వారా జగనన్నను ఆశీర్వదిద్దాం.**

మేము సైతం విక్రమ్ అన్న గెలుపుకు సిద్ధమంటున్న గ్రామస్తులు.

చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి): కులం, మతం, పార్టీ లతో సంబంధం లేకుండా జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం చేజర్ల మండలం, నాగులవెలటూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి వేణుంభాక విజయ సాయి రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ స్థానిక గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారానికి ముఖ్య అతిథులుగా విజయభాస్కర్ రెడ్డితో పాటు చేజర్ల మండల వైఎస్సార్సీపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ పేదల కొరకు మరల ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి ఓటరు కృషి చేయాలని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్న యువ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుని అదే క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రచారంలో విజయ భాస్కర్ రెడ్డి ఓటర్లను కోరారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా నాగులవెలటూరులో ప్రజల నుండి విశేష స్పందన కనపడింది. పెత్తందారులు ఒక వైపు ఉన్న గ్రామంలోని ఎస్సీ బీసీ లందరూ విక్రమ్ అన్నకు తోడుగా జగనన్నకు జై కొడుతున్నారు. మేము సైతం విక్రమ్ అన్న గెలుపులో భాగస్వామ్యం అవుతామని తద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకుంటామని నాగులవెల్లటూరు గ్రామస్తులు మే 13 కు మేం సిద్ధమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు పీర్ల పార్థసారథి, వైస్ ఎంపీపీ వేలూరు తిరుపతి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, దౌపాటి రవీందర్ నాయుడు, నోటి సుందర రామిరెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తేళ్ల శేఖర్ రెడ్డి, అల్లంపాటి చిరంజీవి రెడ్డి, బుర్రా మస్తాన్ రెడ్డి పూనూరు రామ మనోహర్ రెడ్డి, బోయిళ్ళ మాలకొండా రెడ్డి, మాలపాటి పెంచల రెడ్డి, కర్న వెంకటేశ్వర్లు రెడ్డి, పలసాని ఈశ్వర్ రెడ్డి, ఉల్లిపాయల మురళి కృష్ణ యాదవ్, ఉడతా రత్తయ్య, బోరిగర్ల రామచంద్రయ్య, జయరామయ్య, కొడతా కిషోర్, శ్రీకాంత్, శివ మరియు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# నెల్లూరును పర్యాటక హబ్ గా తీర్చిదిద్దుతాం

**హామీ ఇచ్చిన ఆదాల, విజయసాయిరెడ్డి.**





నెల్లూరు (ఇదినిజం బ్యూరో ఇంచార్జ్ ):నెల్లూరు నగరంలోని బారా షహీద్ దర్గా స్వర్ణాల చెరువును ప్రత్యేక పర్యాటక హబ్ గా గుర్తించి అభివృద్ధి చేయడం జరుగుతుందని నెల్లూరు రూరల్ వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా వైసీపీ మహిళ విభాగం అధ్యక్షురాలు మొయిళ్ల గౌరీ మాగుంట లే అవుట్ లోని ఓ కళ్యాణమండపంలో బుధవారం 21వ డివిజన్ కు సంబంధించిన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదాలతో పాటూ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాగుంట లే అవుట్ లో పెండింగ్ ఉన్న అన్నీ పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. తనను రూరల్ ఎమ్మెల్యేగా, విజయసాయిరెడ్డిని ఎంపిగా గెలిపిస్తే ఇద్దరం కలిసి నెల్లూరు ప్రజల చిరకాల కోరిక అయిన అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. అలాగే మొగళ్లపాలెం స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు కూడా నిలిచిపోయి ఉన్నాయని, ఆ పనులు కూడా త్వరితగతిన చేయిస్తామన్నారు. ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టోను సిద్ధం చేశానని, ఆ మేనిఫెస్టో ప్రకారం నెల్లూరును సుందరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. బారా షహీద్ దర్గా, స్వర్ణాల చెరువు, ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం, ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు, ఘాట్ తదితర ప్రాంతాలను అన్నీ కలిసి ప్రత్యేక పర్యాటక హబ్ గా తీర్చిదిద్దుతామని విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పోట్లూరు స్రవంతి, రాష్ట్ర పార్టీ నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, వైసీపి లీగల్ సెల్ జోనల్ ఇంఛార్జ్ రామిరెడ్డి రోజారెడ్డి, వైసీపి సీనియర్ నేత మలిరెడ్డి కోటారెడ్డి, విజయ డైరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై నిర్మించామని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ అన్నారు. మేడే సందర్భంగా సంగారెడ్డి లోని కేబుల్ కిషన్ భవన్లో జెండాను బుధవారం ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నిప్పుల వాన..!

## జగిత్యాల జిల్లాలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత

వడగాలులు వీస్తుండడంతో ఇండ్ల నుంచి బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. బుధవారం జగిత్యాల జిల్లా జైనాలో 46.2, నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో 46.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.అల్లీపూర్ (జగిత్యాల) 46.1, కొత్తగట్టు (కరీంనగర్) 46, కోల్వాయి (జగిత్యాల) 46, వీణవంక 46, దూల్మిట్ట (సిద్దిపేట) 45.9, వెల్గటూరు (జగిత్యాల) 45.9, తెల్దేవరపల్లె 45.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు టీఎస్డీపీఎస్ వివరించింది. ఇదిలా ఉండగా.. రాగల ఐదురోజుల పాటు రాష్ట్రంలో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 2న కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో దీర్ఘకాల వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ను ప్రకటించింది. 3న నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక వడగాలులు వీస్తాయని పేర్కొంది. 4న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం.






**జిల్లా కలెక్టర్ఎం. హరి నారాయణన్.**

నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ): నెల్లూరు, ఓటర్లు తమ ఓటు హక్కు ఎక్కడుందో తెలుసుకోవడానికి ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ఎం. హరి నారాయణన్ చెప్పారు. బుధవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ లో ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మే 13వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు పోలింగ్ జరుగుతుందన్నారు. భారత్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఓటు హక్కు శాతాన్ని పెంచడానికి అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో నెల్లూరు నగరంలో ముఖ్యమైన ప్రాంతాల్లోమరియు మున్సిపాలిటీల్లో నియోజకవర్గ కేంద్రాలలో ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్మార్ట్ ఫోన్ లేనివారు సమీపంలోని ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు ఎక్కడుందో తెలుసుకోవచ్చు అన్నారు. ఓటర్లు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రాల్లో ఉన్నది కూడా ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలలో తెలుసుకోవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో నుడా వైస్ ఛైర్మన్ టి.బాపి రెడ్డి, డి.అర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శేర్లింగంపల్లిలో టిఆర్ఎస్ కు పెద్ద షాక్





**కాంగ్రెస్ పార్టీలో జేరిన టిఆర్ఎస్ నాయకులు దొంతి.లక్ష్మీనారాయణ గౌడ్**

శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :కాంగ్రెస్ పార్టీలో చేరిన చందనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ గౌడ్ సంఘం అధ్యక్షులు దొంతి.లక్ష్మీనారాయణ గౌడ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు కరుణాకర్ గౌడ్,రామచందర్,లక్ష్మ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ.రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి .జి.రంజిత్ రెడ్డి ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ బూతులను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా జైరాబాద్ నియోజకవర్గం జైరాబాద్ సంఘం మండలం కుప్పా నగర్ పోలింగ్ కేంద్రాలు ను 68, 69, 70, 71 లను ఎన్నికల పరిశీలకులు గోపాల్ జితివారి బుధవారం పరిశీలించారు. బి ఎల్ ఓ. బి ఎల్ ఏ వద్ద గల ఓటర్ లిస్టులు. రిజిస్టర్లు ఓటింగ్ స్లిప్లా పంపిణీ గురించి వాకాప్ చేశారు. ఎండల తీవ్రత అదృష్ట ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రం ఆవరణలో టెన్త్ సౌకర్యం తాగునీటి వసతి కల్పించాలని ఆయన ఆదేశించారు. ఆదేశాలకు అనుగుణంగా వ్యతిరేకంగా ఎవరు అవలంబించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి.




**తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారి**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ఇంటింటికి కేసీఆర్ అమలు చేసిన పథకాలు అందాయని బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తూప్రాన్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సతీష్ చారి తెలిపారు తూప్రాన్ లోని పలు వార్డులలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలు సంక్షేమంగా ఉన్నారని, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క పథకం కూడా రాలేదని కరువు కష్టాలతో కరెంటు కోతలతో బాధలు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు అబద్దాల హామీల రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలి అని ప్రజలు స్వయంగా కోరుతున్నారని మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారి అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను అభ్యర్థిస్తున్నారు ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు మన్నే శ్రీనివాస్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మన్నే నాగరాజు, వార్డు అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు మాలే సంతోష్, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్తా, మామిండ్ల అనిల్, బండెల నరేష్, యాసిన్, నాగరాజు యాదవ్, పసుల విజయ్, జయరాం, చెలిమల నరేష్, గణేష్, శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడే సందర్భంగా ఉపాధి కూలీల పనితీరు పరిశీలిస్తూ ప్రచారం చేస్తున్న మొలగవల్లి సర్పంచ్ మోహన్ రాజ్.



ఆలూరు మే 01 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి సర్పంచ్ మోహన్ రాజు బుధవారం కార్మిక దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ పనులు చేస్తున్న కార్మికుల దగ్గరకు వెళ్లి తాను కూడా ఒక కార్మికుడైనని నిరూపించుకున్నారు. అదేవిధంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ మనమంతా శ్రామికులం శ్రమిస్తేనే కానీ మన కడుపు నిండదు కావున ప్రతి ఒక్కరూ శ్రద్ధతో ఓపికతో పనులు చేసుకోవాలని ఆయన సూచించారు. వారి ముఖ్యంగా సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కార్మికులు శ్రామికులు సంతోషంగా ఉండాలంటే కూటమి ప్రభుత్వం రావాలి కావున మీరంతా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ మరియు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజుకు రెండు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్మికులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు మేటీలు క్షేత్ర సహాయకుడు మరియు టిడిపి నాయకులుపాల్గొన్నారు.

# ఆస్పరి మండలంలో విస్తృత ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్



**రాష్ట్రం అభివృద్ధి కావాలంటే తెలుగు దేశం పార్టీతోనే సాధ్యం, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందాం కలిసికట్టుగా కదలి రండి వీరభద్ర గౌడ్.**

ఆలూరు మే 01 వాస్తవ తెలంగాణ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు ఆస్పరి మండల ఇన్చార్జి అమరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆస్పరి మండలం బనవనూరు , వెంగలాయ దొడ్డి దారిన పుప్పాల దొడ్డి చెన్నంపల్లి డి కోటకొండ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి టీడీపీ అధినేత మాజీ సీఎం చంద్రబాబు నాయుడు గారు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మరియు మేనిఫెస్టో ను ప్రజల్లోకి తీసుకెళ్ళుతూ చంద్రబాబు నాయుడు ని సీఎం చేద్దాం ఆలూరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి అయిన బీ వీరభద్ర గౌడ్ ని గెలుపించు కుందాం కర్నూల్ ఎంపీ గా పోటీ చేస్తున్న పంచలింగాల నాగరాజు ని గెలుపించు కుందాం తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి వేయించాలని గ్రామాలలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను మరియు మేనిఫెస్టోను వివరిస్తూ వీరభద్ర గౌడ్ ని ఎమ్మెల్యేగా, ఎంపీగా పంచలింగాల నాగరాజుని, చంద్రబాబుని సీఎం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణ యాదవ్ బిల్లేకల్లు వెంకటేశ్వర్లు శేషాద్రి నాయుడు జనసేన అరవిందు ఎంపీటీసీలు ప్రభావతమ్మ రహంతుల్లా నర్సప్ప నాయకులు నౌనేపాటి చౌదరి జీవన్ కుమార్ బైలు పత్తికొండ గోవిందు రఘు యాదవ్ రాజశేఖర్ సాలి సాహెబ్ ముత్తుకూరు మల్లికార్జున శివరాజ్ ఫోటో వీరేష్ సుదర్శన్ హంపయ్య ఆస్పరి వీరేష్ రాజ్ కుమార్ బిల్లే కళ్ళు మహేష్ తలారి సిద్దు రాజు సుంకన్న ఉసేని అంజి జనసేన కార్యకర్తలు సాయి మనోజ్ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నందమూరి అభిమానులు తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ కార్యకర్తలు వివిధ హోదాలలో ఉన్న పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నాగారం మున్సిపాల్ కార్మికులలకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినా చైర్మెన్ చంద్రారెడ్డి.



పాల్గొన్నా కౌన్సిలర్ హరిబాబు, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ తెల్లా శ్రీధర్.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో కార్మిక దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ కార్మికులకు బోజనాలు సమకూర్చి, కార్మికుల సేవలను కొనియాడారు.మున్సిపాలిటీ శుభ్రంగా ఉంది అంటే అది కార్మికుల నిరంతర శ్రమ వాళ్ళనే సాధ్యమవుతుంది అని చైర్మెన్ చంద్రారెడ్డి అన్నారు. స్వచ్ఛత పరిశుభ్ర అనేది కార్మికుల వాళ్ళనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటాన్నారు అని అన్నారు. వారి నిరంతర కృషి శ్రమ వాళ్ళనే ప్రజల జీవన విధానం సవ్యంగా, సాఫీగా సాగుతుంది అని కౌన్సిలర్ పంగా హరిబాబు, బిఆర్ఎస్ అద్యక్షుడు తెల్ల శ్రీధర్ మునిసిపల్ కార్మికుల సేవలను అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ కార్నర్ మిట్టింగ్ కూ హాజరవ్వాలి.



**పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ జరిపే కార్నర్ మీటింగ్ రేపు ఉదయం 10 గంటలకూ కార్నర్ మీటింగ్ నేపథ్యం లో నాగారం మున్సిపాలిటీలో ఉన్న కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలకూ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం సువర్ణ ఫంక్షన్ (రాంపల్లి క్రాస్ రోడ్స్) హాల్లో 10గంటలకు జరుగుతుంది. ఈ మీటింగ్ కు తప్పక హాజరు కావాలని, ఈ మీటింగ్ కూ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరవుతున్నారు. కావునా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తప్పకుండా హాజరవ్వాలని కోరారు.

# దేశంలో తీవ్రంగా పెరుగుతున్న అసమానతలు



సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కార్మికుల శ్రమ లేనిదే ఏ వస్తువు ఉత్పత్తి కాదు-సంపద సృష్టికర్తలు శ్రామికులు ఎంఆర్ఎఫ్ , పిఇబి. పెన్నార్ పరిశ్రమ ముందు మే డే జెండా ఆవిష్కరణ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ భారతదేశంలో తీవ్రమైన అసమానతలు పేద ధనిక మధ్య తీవ్ర వ్యత్యాసాలు పెరుగుతున్నాయని, సంపద కొద్దిమంది చేతిలోకి వెళు తుందని.సమాజంలో కార్మికులు శ్రమ లేనిది ఏ వస్తువు ఉత్పత్తి కాదని సంపద సృష్టికర్తలు శ్రామికులని %జూవఎ% పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు ఈరోజు మే డే సందర్భంగా ఎంఆర్ఎఫ్ పరిశ్రమ ,పెన్నర్ కంపెనీ, మున్సిపల్ కార్యాలయం ముందు మేడే సందర్భంగా సిఐటియు జెండాను ఆయన ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో పేద ధనిక మధ్య తీవ్రమైన అసమానతలు పెరుగుతున్నాయి అన్నారు ఇప్పటికీ ఇంకా దేశంలో నూటికి 73 శాతం మంది రోజుకు 100 రూపాయల లోపే సంపాదన ఉంది అన్నారు దేశం పేదరికంలోకి నెట్టబడుతుంది అన్నారు, మరొకవైపు 53 శాతం సంపద కేవలం 22 మంది పెట్టుబడిదారుల చేతిలో ఉంది అన్నారు కేంద్ర ప్రభుత్వం 80 కోట్ల మందికి నెలకు 5 కిలోల చెప్పిన ఉచిత రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నామని చెప్తుంది అంటే ఇంకా పేదలు ఉన్నారు అని అర్థమవుతుంది కదా ప్రతిరోజు శ్రమ చేసే కష్టించే శ్రామికుల యొక్క నిజ జీవితాలు పెరగడం లేదు అన్నారు పనికి తగ్గ ప్రతిఫలం రావడం లేదు సమాజంలో సంపద సృష్టికర్తలు శ్రామికులు అన్నారు శ్రామికులు లేని సమాజం ఊహించలేమన్నారు. 1886 సంవత్సరంలో అమెరికా నగరం అమెరికా చికాగో నగరంలో లక్షలాదిమంది కార్మికులు ఎనిమిది గంటల పని విధానం పోరాటం నిర్వహించారు అన్నారు వారి యొక్క బలిదానాల ఫలితంగానే వారు చేసిన త్యాగం ఫలితంగానే ఈ నోడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని విధానం అమలవుతుందన్నారు. కానీ నీటి పాలకులు పనిగంటలు పెంచాలని చట్టాలు తయారు చేస్తున్నారు ఇది తీవ్ర అన్యాయమైన చర్యని ఆయన అన్నారు. కార్మికుల యొక్క హక్కులను మొత్తం తొలగిస్తున్నారు మే డే స్ఫూర్తితో రాబోయే కాలంలో కార్మికుల అందరిని కలుపుకొని ఐక్య పోరాటాలు వారి సమస్యల కోసం నిర్వహిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు కృష్ణమూర్తి సంతోష్ కుమార్ రాజు నాగయ్య విజయ్ వీర్ పెన్నర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మల్లేశం శ్రీనివాస్ రవి నాగరాజు మోహన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కారుతో నే అభివృద్ధి సాధ్యం



**-కూటమి అభ్యర్థులను గెలిపించాలి**

**బిజెపి నాయకులు నర్సప్ప అభివృద్ధికి కార్యరూపం దాల్చేనాయుకులు.**

గూడూరు, వాస్తవ తెలంగాణ :ఎన్డీయే కూటమి తిరుపతి బిజెపి ఎంపిగా పోటీ చేస్తున్న డాక్టర్ వరప్రసాద్ రావు ను,అదే విధంగా గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ లను భారీ మెజార్టీ తో గెలిపించాలని విశ్రాంత బ్యాంక్ మేనేజర్, బిజెపి నాయకులు నరసప్ప పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలో కూటమి అభ్యర్థుల గెలుపుకు మద్దతుగా సనత్ నగర్, నరసయ్యగుంట, ధూర్జటి నగర్, సాధుపేటసెంటర్లో కొంత భాగము, కరణాలు వీధి లలో గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి నాయుకులు నరసప్ప,దయాకర్ లతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో నాయుకులను పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచారం సందర్భంగా నరసప్ప మాట్లాడుతూ దేశం,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ అవసరమని ఎన్డీఏ కూటమి బలపరిచిన తిరుపతి పార్లమెంటు సభ్యుడు బిజెపి అభ్యర్థి వరప్రసాద రావు గుర్తు కమలం,అదేవిధంగా గూడూరు అసెంబ్లీ ఎమ్మెల్యే తెలుగుదేశం అభ్యర్థి పాశం సునీల్ కుమార్ గుర్తు సైకిల్ మీద, మీ పవిత్రమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం అమలు పరచిన పథకాల కరపత్రాలను గడపగడపకు పంపిణీ చేశారు. ఈ ప్రచారంలో తిరుపతి బిజెపి పార్లమెంటు కార్యదర్శి బిందు మహేశ్వర్ రెడ్డి, , టౌన్ ఓబీసీ అధ్యక్షులు కటికాల సురేష్, టౌన్ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు, ఈరుబోయిన వెంకటేష్ యాదవ్, టౌన్ ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు, టౌన్ కార్యదర్శి నీలిధనుంజయ, యువ మోర్చా అధ్యక్షులు శంకర్, పి చంద్ర, శివ. బిజెపి కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# ఆంద్రాకు ఏరులై ప్రవహిస్తున్న తమిళనాడు పాండిచ్చేరి మద్యం అరకొరగా పట్టుబడుతున్న మద్యమం



**భారీగా గ్రామాల్లోకి తరలి వెళుతున్న మద్యం**

**దొరవారి సత్రం మండలం ఉచ్చూరులో వెలుగు చూసిన డ్యూటీ ఫ్రీ మద్యం తమిళనాడు మద్యమం**

సూళ్లూరుపేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి): మండలం మంగళవారం తిరుపతి జిల్లా తడ మండలం బివి పాలెం ఛెక్ పోస్ట్ వద్ద తమిళనాడు నుండి డ్యూటీ ఫ్రీ మద్యం సుమారుగా 300 కేసులలో 14 వేల నాలుగు వందల క్వాటర్ బాటిళ్లను చెక్పోస్ట్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారుగా 742,000 ఉంటుందని అంచనా వేశారు. దీని టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ విజయకుమార్ సిబ్బంది పాల్గొనీ పట్టుకున్నారు. ఎన్నికల సమయంలో మే 13వ తేదీ సార్వత్రిక ఎన్నికలు ఆంధ్ర ప్రదేశ్ లో జరగనున్న కారణంగా నేతలు ఓటర్లకు పంపిణీ చేసేందుకు అనేక రకాలుగా మద్యాన్ని తమిళనాడు నుండి మరియు పాండిచ్చేరి నుండి అటు కర్ణాటక నుండి అనేక రకాలుగా మద్యమును దిగుమతి చేసుకుంటున్నారు. ఈ క్రమంలో అక్రమ డ్యూటీ ఫ్రీ మద్యం దిగుమతి నీ పోలీసులు కావచ్చు నిఘా విభాగం కావచ్చు వీరుపూర్తి గా అరికట్టడం లో వైఫల్యం చెందుతున్నారు. ఓ టర్లను రాజకీయ నాయకులు ప్రలోభాలకు గురి చేయడం కోసం అనేక రాష్ట్రాల్లో నుండి దిగుమతి చేసుకుంటున్నా ఈ మద్యాన్ని ఏ రకంగా నైనా ఆపడానికి చూడాలని కొంతమంది ప్రజలు విన్నవిస్తున్నారు. ఓటర్ డబ్బుకు గాని లేదా వేరే ఇతర వస్తువులు కానీ లేదా మద్యం కు కానీ అలాంటి వాటికి ప్రలోభాలకు గురికాకుండా వారి యొక్క ఓటును వారు స్వేచ్ఛగా స్వాతంత్ర్యం గా వేసుకునేటువంటి విధంగా ఉండాలన్న దృక్పథంతో మంచి నాయకులను ఎన్నుకోవాలి అనే లక్ష్యం తో ఎలక్షన్ కమిషన్ అనేక రకాలైన ఆంక్షలు విధించినప్పటికీ కూడా ఏదో ఒక రకంగా రాజకీయ వేత్తలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు ప్రలోభాలకు గురిచేసెందుకు ప్రయత్నిస్తున్నారు. అదే క్రమంలో రెండు రోజులు ముందు దొరవారిసత్రం మండలం ఉచూరు గ్రామం లో తమిళనాడు కు చెందిన మద్యమం డ్యూటీ ఫ్రీ బాటిళ్లు వెలుగు చూశాయి. బయట రాష్ట్రాల నుండి వచ్చే మద్యమును నిలుపు చేస్తే కానీ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎక్సైజ్ సిబ్బంది స్థానికంగా మద్యం ను అరికట్టడం కష్టం పూర్తి గా అరికట్టడం లో వైపల్యం చెందుతుంది. కానీ నిఘా విభాగం కానీ ఎక్సైజ్ అధికారులకు కానీ ఇవి ఏదో ఒకటి మాత్రమే పట్టుబడుతున్న విషయం అందరికి తెలిసిందే డ్యూటీ ఫ్రీ మద్యం ఇతర రాష్ట్రాలనుండి ఏరులై పారుతోంది. ఇందులో పది శాతం కూడా నిఘా విభాగం అధికారులు పట్టుకోలేక పోతున్నారు. ఈ విషయం అందరికి తెలిసిందే డ్యూటీ ఫ్రీ మద్యం అరికట్టే విషయం లో సంబంధిత అధికారులు అరికట్టాలని ప్రజలు భావిస్తున్నారు.

# దేవుళ్ళ పేరుతో ప్రచారం చేస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వం



**10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీలో గెలుపొందిన బీపీ పటేల్ జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలకు ఏం చేయలేని నాయకుడిగా మిగిలిపోయినా బీబీ పటేల్ ఈరోజు బిజెపి పార్టీలో వెళ్లి జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలకు ఏమి ఉద్ధరిస్తాడని ప్రజలు అంటున్నారు**

వాస్తవ తెలంగాణ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి పవన్ :ప్రస్తుతం దేశంలో జరగబోయే లోక్ సభ ఎన్నికలు జరునున్న నేపథ్యంలో తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఉపందుకున్నాయి. ఈ సందర్భంగా లో టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ బుధవారం మీడియా తో మాట్లాడుతూ....బిజెపి పార్టీ ఇటు తెలంగాణ అటు దేశంలో దేవుళ్ళ పేర్లతో ప్రచారం చేస్తూ మతల మధ్య ప్రజలకు చిచ్చు పెడుతూ రెచ్చగొడుతూ జాతీయ పార్టీ బిజెపి పార్టీ ప్రచారం చేస్తుందనినిమ్మ రమేష్ ఆగ్రహం చేశారు. 30న జరిగిన విశాల్ జన మోడీ సభ అట్టర్ ఫ్లాప్ అయిందని అన్నారు. 10 సంవత్సరాల నుంచి చేయని దేశంలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తానని ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలను తప్పుతోవ పెడుతున్నారు అని అసహనం వ్యక్తం చేశారు. మోడీ పాలనలో తెలంగాణకు ఏమిచ్చారన్ని ఒకసారి గుజరాత్ కు ఎన్ని నిధులు ఇచ్చారు చేతనైతే శ్వేతా పత్రం విడుదల చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. దేశంలో మహారాష్ట్రలో బిజెపి ప్రభుత్వం రావాలని ప్రభుత్వ రంగ స్థలం ను మొత్తం ప్రైవేటు వ్యాపారుల ఆదాని అంబానీల కు కట్ట పెడుతున్నారు. జీఎస్టీ పేరుతో సామాన్యులకు మోసం చేస్తున్నారు. గ్యాస్ ధరలను రాష్ట్రంలో బిఆర్ఎస్ బిజెపిలు ఎన్ని కుట్రలు చేసిన కేంద్రంలో ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం రాహుల్ దేశ ప్రధాని కావడం ఖాయంమన్ని కాంగ్రెస్ గెలుపు రాష్ట్రంలో 14 సీట్లను పక్క గెలుస్తామని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ ధీమా వ్యక్తం చేశారు.



# సంగారెడ్డి జిల్లా: రీకౌంటింగ్ కు 15వ తేదీ వరకు గడువు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టి మాణిక్యం :ఫలితాలపై రీకౌంటింగ్ కు కోరే విద్యార్థులు ఈనెల 15 లోపు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు ఒక్క సబ్జెక్టుకు రూపాయలు 500 చొప్పున ఎడాప్ట్ అకౌంట్లో చాలానా చెల్లించి నేరుగా లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా హైదరాబాదులోని ప్రభుత్వ పరీక్ష డైరెక్టర్ కు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ వెంకటేశ్వర్లు సూచించారు.



# పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకుందాం.

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకుందామని సిఐటియు జిల్లా కార్యదర్శి యాదగిరి అన్నారు మేడే సందర్భంగా సంగారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయం ముందు జెండాలు ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు. మే డే అంటేనే కార్మికుల పండగ అని అన్ని వర్గాల కార్మికులు మే డే ను ఎంతో ఆనందంగా జరుపుకుంటారని ఆయన తెలిపారు.

# సూళ్లూరుపేట నియోజకవర్గం సూళ్లూరుపేట మండలం కోటపోలూరు ,సామంత మల్లాము ,ఆబాకు ,గ్రామపంచాయతీలలో జోరుగా ఎన్నికల ప్రచారం



సూళ్లూరుపేట రూరల్వాస్తవ తెలంగాణ ప్రతినిధి: సూళ్లూరుపేట మండలం. కోటపోలూరు ,సామంత మల్లం, ఆబాక గ్రామపంచాయతీలలోఈరోజు నాలుగు గంటలకు. ప్రతి గ్రామంలో వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినా సంజీవయ్యను, గ్రామ ప్రజలు. గజమాలతో నిరాజనాలతో ఆయనకు. ఘన స్వాగతం పలికినారు. ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో పేద ప్రజలకు ఇచ్చిన హామీలను గురించి మాట్లాడుతూ, ఆయనపేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం. స్కూల్ డెవలప్మెంట్ అమ్మ ఒడి, విద్యా దీవెన ,వైయస్సార్ ఆసరా. పొదుపు లక్ష్మి గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు. వృద్ధులకు ,వితంతువులకు, దివ్యాంగులకు. ఆయన పెన్షన్లు పెంచి. ప్రజలకు అనువైన సేవలు అందిస్తూ.రాష్ట్రాన్ని ప్రగతి పదములోనికి నడిపిస్తూ, గ్రామాలలో సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియపరుస్తూ. మీరు నన్ను రెండుసార్లు ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపించినారు. మరలా నేను మూడోసారి ముచ్చటగా పోటీ చేస్తున్నాను. సులూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా సంజీవయ్య అను నన్ను, తిరుపతి పార్లమెంటు అభ్యర్థిగా మద్దెల గురుమూర్తిని. అను మమ్మలను ఆశీర్వదించి. ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి. గెలిపిస్తారని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమానికి, సులూరుపేట ఎంపీపీ అనిల్ రెడ్డి. కోటపోలూరు సర్పంచి కమతం అరుణమ్మ. ఎంపీటీసీ సౌజన్య. బద్దిపూడి మోహన్ రెడ్డి. నల్ల కంతి వీరస్వామి. మనోజ్ నాయుడు. కనుమూర. చంద్ర రెడ్డి, గ్రద్దట శ్రీధర్ రెడ్డి, ఎన్ వి ప్రసాద్ రెడ్డి, పుల్లారెడ్డి. గోవర్ధన్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో విడుదల.





### 46 హామీలతో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి.

నెల్లూరు, ఏప్రిల్ 30 (ఇదినిజం బ్యూరో ఇంచార్జ్ ): నెల్లూరు అభివృద్ధికి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టో నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు, జిల్లా పార్టీ అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులతో కలిసి మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేనిఫెస్టోలోని అంశాలను డిజిటల్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం త్రీడీ చిత్రాలను ప్రదర్శిస్తూ 2029లో నెల్లూరు ఏ విధంగా ఉంటుందో చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదంతో మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను తప్పక నెరవేరుస్తామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని, వైఎస్సార్సీపీ చెప్పేది తప్పక చేస్తుందని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థులు నెలరోజుల పాటు శ్రమించి మేనిఫెస్టో రూపొందించామని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ స్థానం తోహొపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోహొవైఎస్సార్సీపీ విజయం తథ్యమని అన్నారు. వ్యవసాయం సాగును పండగ చేసి రైతన్నకు జీవితానికి భరోసా ఇస్తాం సోమశిల హైలెవల్ కెనాల్ ను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఆయకట్టును సస్యశ్యామలం చేస్తాం. సోమశిల హొహైలెవల్ కెనాల్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు, 2.5 లక్షల మంది దాహార్తిని తీర్చేలా తాగునీటి సౌకర్యం కల్పిస్తాం మెగా గోడౌన్లు: రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు తగినన్ని గోడౌన్లు అందుబాటులో లేనందున ప్రైవేటు భాగస్వామ్యంతో లక్ష నిల్వ సామర్థ్యం ఉండేలా 40 మెగా గోడౌన్ల నిర్మాణానికి పూనుకుంటాం రైతులు, రైతు కూలీలు, వ్యాపారులు, రవాణా వ్యవస్థలో జీవనోపాధి పొందుతున్న వారికి మరింత అధిక ఆదాయ వనరులు పొందేలా వచ్చే ఐదేళ్లలో నెల్లూరు ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేస్తాం యవత భవితకు బాటలు ఐటీతో యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు స్థానిక ఉపాధి:ఐటీ ఉద్యోగాల కోసం చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ తరలివెళ్లే యువతకు స్థానికంగా ఉద్యోగాలు కల్పించేందుకు వీలుగా నెల్లూరులో టెక్ హబ్, స్టార్టప్ హబ్ లు నెలకొల్పడం, తద్వారా నాలుగు లక్షల మంది యువతకు ఐటీ రంగంలో ఉపాధి కల్పించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తాం. నెల్లూరులో లక్ష మంది ఐటీ నిపుణులకు ఉపాధి కల్పించేలా ఐటీ పార్కును నిర్మించాలన్నది లక్ష్యం స్టార్టప్ ఇంక్యూబేటర్లను ఏర్పాటు చేసి తద్వారా మూడు లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించేలా కృషి చేస్తాం. అందుకోసం వచ్చే ఐదేళ్లలో కనీసం 100 ఇంక్యూబేటర్లు ఏర్పాటుకు ప్రతిపాదన చేస్తున్నాము. నెల్లూరులో యువత క్రీడా రంగంలో తమ ప్రతిభను మెరుగు దిద్దుకునేందుకు వీలుగా నెల్లూరు నగరం సమీపంలోని మొగళ్లపాలెం వద్ద 150 ఎకరాల్లో రూ.250 కోట్లు ఖర్చుతో ప్రపంచ శ్రేణి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలని అభిలషించే ఆర్థిక స్థోమత లేని 100 మంది విద్యార్థులకు స్పాన్సర్డ్ స్టడీ స్కాలర్ షిప్ లతో ప్రోత్సహిస్తాం.60 మంది విద్యార్థినులకు 40 మంది విద్యార్థులకు ఈ స్పాన్సర్డ్ స్కాలర్ షిప్ అవకాశం కల్పిస్తాం. వచ్చే ఐదేళ్లలో నెల్లూరు లోక్ సభ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రొటేషన్ పద్ధతిలో ప్రతి ఆరునెలలకు ఒకసారి యువతకు ఎంప్లాయిమెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపడతాం. జాబ్ మేళా ద్వారా కనీసం 10 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నది మా లక్ష్యం పారిశ్రామిక వృద్ధి బిట్రగుంట రైల్వేలో 1800 ఎకరాల విస్తీర్ణంలో మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాము.తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల మందికి పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనకు కృషి చేస్తాం.నెల్లురు లోక్ సభ పరిధిలోని గ్రామాల్లో 1000 మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. పళ్లరసాలు, ఊరగాయ పచ్చళ్లు, కాటేజీ చీజ్, మొజారెల్లా చీజ్, బిస్కెట్లు వంటి అత్యాధునిక ప్యాకేజ్డ్ ఫుడ్ తయారీకి ఈ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఎంతగానో తోడ్పడతాయి.మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ప్రతి ఒక్కటీ హొసంబదిత గ్రామాల్లో 50 మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తాయి. నెల్లూరు ప్రస్తుతం 70 వరకు ఫంక్షనల్ హేచరీస్ ఉన్నాయి. చేపలు, రొయ్యలు ప్రోసెసింగ్ చేయడానికి వీలుగా ఈ హేచరీల సంఖ్యను 150 కి పెంచడానికి కృషి చేస్తాం. తద్వారా 10 వేల మందికి ఉపాధి లభిస్తుంది. నెల్లూరులో దాదాపు 30 వేల హెక్టార్లలో వెదురు, యూకలిప్టస్ సాగు అవుతోంది. ఈ ఉత్పత్తులను ప్రాసెస్ చేసేందుకు నెల్లూరు పరిసర ప్రాంతాల్లో 30 వుడ్ పల్ప్ కర్మాగారాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. ఈ కర్మాగారాల ద్వారా పదివేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మైనాడులో బీచ్ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా అక్కడ అత్యాధునిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. పర్యాటకుల కోసం బీచ్ పరిసర ప్రాంతాల్లో రిసార్టులు అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాం. అర్బన్ డవలప్మెంట్ నెల్లూరు రింగ్ రోడ్డు ప్రాజక్టును శరవేగంగా పూర్తి చేసి నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడతాము.నెల్లూరు లోక్ సభ పరిధిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి అంకురార్పణ చేసి అందులో కార్గో హబ్ సైతం ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతాము. మహిళా వికాసం మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం అన్ని గ్రామాల్లో నెలవారీ ప్రాతిపదికన మల్టీ హెల్త్ చెక్ అప్ క్యాంపులు నిర్వహిస్తాం. తద్వారా సుమారు ఏడు లక్షల మంది గ్రామీణ మహిళల ఆరోగ్య సంరక్షణ జరుగుతుంది. అలాగే మహిళలకు సులభమైన రీతిలో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెస్తాం. ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా బ్యాంకులు, ప్రభుత్వ పథకాల ద్వారా సులభమైన వడ్డీలేని రుణాలు పంపిణీ కోసం కృషి చేస్తాం ఆత్మకూరు నియోజకవర్గం ఆత్మకూరు నుంచి సోమశిలకు, నందవరం నుంచి నందిపాడు, నెల్లూరుపాలెం నుంచి వింజమూరుకు రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రాదాన్యతా ఆధారంగా త్వరితగతిన పూర్తి చేస్తాం. ఆత్మకూరులో 100 కోట్ల రూపాయల వ్యయంతో తలపెట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తాం. సంగం గ్రామం, ఆత్మకూరు పట్టణంలో ప్రతి ఇంటికీ తాగునీటి సరఫరాకు సత్వరమే చర్యలు తీసుకుంటాం.పర్యాటకులు ఆకర్షించే విధంగా హొఆత్మకూరు వద్ద పెన్నానది దగ్గర సువిశాలమైన పార్కుతో పాటు ట్యాంకు బండ్ అభివృద్ధి చేస్తాం.కావలి కావలి రింగ్ రోడ్డు మొత్తం నగర శివారు హద్దులకు కలుపుతూ రహదారి కనెక్టివిటీని పెంచేందుకు కృషి చేస్తాం. బిట్రగుంట రైల్వేలో 1800 ఎకరాల విస్తీర్ణంలో మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాము.తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల మందికి పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. కోవూరులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ రూ.88 కోట్ల వ్యయంతో పల్లిపాడు-కుడితిపాలెం-ఇందుకూరుపేటమండలంలో పెన్నానది రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేస్తాం.పెన్నానదిపై ముదివర్తి-ముదివర్తిపాలెం సబ్ మెర్సిబుల్ కాజ్ వే రెండో దశ నిర్మాణాన్ని రూ. 130 కోట్ల వ్యయంతో ప్రాధాన్యతపై పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటాం.ఈ ప్రాజక్టు ద్వారా తీరప్రాంత మండలాల్లో భూగర్భ జలాలను పునరిద్ధరించవచ్చు.ముఖ్యంగా సముద్రం నుంచి వచ్చే ఉప్పునీరు భూమి అంతర్భాగం నుంచి విస్తరించకుండా అరికట్టవచ్చు మైనాడులో బీచ్ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా అక్కడ అత్యాధునిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. పర్యాటకుల కోసం బీచ్ పరిసర ప్రాంతాల్లో రిసార్టులు అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాం. సోమశిల ఉత్తర కాలువ, కలిగిరి నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వింజమూరులోని పాతూరు చెరువును సంపూర్ణంగా నింపుతాము.దీనివల్ల పాతూరు చెరువు పరిసరాల్లోని 10గ్రామాల చెరువులు నిండుతాయి.ఇందుకోసం రూ.50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశాం. వింజమూరు పరిసర గ్రామాలన్నింటినీ కలిపి మున్సిపాలిటీగా మార్చడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించి అవసరమైన అన్ని సేవలు ప్రజలకు అందుబాటులోకి తెస్తాం. ఉదయగిరిలో ప్రత్యేక రెవెన్యూ, పోలీస్ విభాగాలను ఏర్పాటు చేసి రెవెన్యూ పాలన, శాంతి భద్రతలను మెరుగుపరుస్తాం. ఉదయగిరి దుర్గం మధ్య ప్రాంతాన్ని పర్యాటక కారిడార్ గా తీర్చిదిద్ది సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించే చర్యలు చేపడతాం. ప్రజలకు సంవృద్ధిగా తాగునీరు, సాగునీరు అందించడానికి వీలుగా వెలిగొండ ప్రాజక్టు, సోమశిల హైలెవల్ కెనాల్ త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం.వింజమూరు పరిసర ప్రాంతాల యువత భవిష్యత్తు కోసం వింజమూరులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. తద్వారా ఈ ప్రాంత యువతకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు నైపుణ్యాలను మెరుగుపరుచుకేనే అవకాశాలను అందుబాటులోకి తీసుకొస్తాం. నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో రైల్వే లైను పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. దీనివల్ల ఈ ప్రాంతానికి మెరుగైన కనెక్టివిటీ వచ్చి ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. కొండాపురం మండలం చల్లగిరిగల గ్రామ సమీపంలోని పిలపేరు ఆనకట్టను పునరుద్ధరిస్తాం.ఇస్కడమెర్ల, వెలిగొండ్ల, కొండాపురం చెరువులతో పాటు ఈ ఆనకట్ట కొండాపురం మండలం దిగువ ప్రాంతాల్లోని 4545 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. కందుకూరు కందుకూరు నుంచి నరసింగోలు వెళ్లే మార్గంలో పాలేరు నదిపై రూ.25కోట్లతో రోడ్డు, చెక్ డ్యాం నిర్మాణానికి శ్రీకారం చుడతాం. పాతమున్నేటికోట వద్ద రూ.9 కోట్లతో నిర్మిస్తున్న చెక్ డ్యాంను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం కందుకూరు-తెట్టు మధ్య కెజిటి రోడ్డులో మానెట్టిపై రూ.18 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తాం రాళ్లపాడు ఎడమకాలువను రూ.50కోట్లతో నలదాపూర్ వరకు పొడిగించేందుకు చర్యలు తీసుకుంటాం వలేటివారిపాలెం నుంచి రాళ్లపాడు ప్రాజక్టు వరకు ప్రస్తుతం ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును రూ,20 కోట్లతో డబుల్ రోడ్డుగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటాం. మోపాడు చెరువు నుంచి వృధాగా పోతున్న నీటిని నిలువరించేందుకు రూ.5 కోట్ల వ్యయంతో ఓగూరు దిగువ భాగంలో చెక్ డ్యాం నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం నెల్లూరు రూరల్, సిటీ నెల్లురును క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చేందుకు దర్గామెట్ట వద్ద స్వర్ణాల చెరువు, హొనెల్లూరు ఇరిగేషన్ ట్యాంకు సుందరీకరణ పనులు చేపడతాం. నెల్లూరు నగరం సమీపంలోని మొగళ్లపాలెం వద్ద 150 ఎకరాల్లో రూ.250 కోట్లు ఖర్చుతో అత్యంత అధునాతన రీతిలో ప్రపంచ శ్రేణి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తాం స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయిన అనంతరం ఈ ప్రాంత యువతలో హొశరీర దారుఢ్యం, క్రీడల పట్ల ఆసక్తి, ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఖేలో నెల్లూరు పేరుతో ప్రతిఏటా పెద్ద ఎత్తున టోర్నమెంట్ నిర్వహిస్తాం

# ఏఎస్ పేటలో ఆనం- వేమిరెడ్డి ల గెలుపు కోసం





### విస్తృతంగా టిడిపి ప్రచారం

ఏఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి టిడిపి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల గెలుపు కోసం ఏఎస్పేట మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు టీడీపీ మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు పర్యవేక్షణలో గ్రామ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏఎస్ పేట లో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఏ ఎస్ పేట సర్పంచ్ భర్త షేక్ జిలాని భాష,ఏఎస్ పేట బిట్-1 ఎంపీటీసీ భర్త మునీర్, బిట్ -2ఎంపీటీసీ భర్త షేక్ అప్జల్, మాజీ సర్పంచ్ డాక్టర్ షేక్ ఖాజామీయా మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర బాషా, నీలం గోవిందయ్య, సయ్యద్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్, ఉంగరాల కాలేషా, షేక్ యస్దాని భాష, సయ్యద్ రఫీ, షేక్ నజీర్ అహ్మద్, సయ్యద్ షఫీ, అస్మత్, షేక్ కలాం, షేక్ రహమత్ నవాజ్, సయ్యద్ షకిల్, సయ్యద్ జాకీర్ , షేక్ జంషీద్ ,లాహేక్, జన్నత్ హుస్సేన్, సుబహని, అస్లం,అర్షద్, షేక్ వసీం, షేక్ ఫరీద్, షేక్ రహమత్ బాషా, సలీం,తెలుగుదేశం, జనసేనా , భాజపా పార్టీ మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దాం. కాకు వెంకటయ్య



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను నేటి తరానికి తెలియజేసేందుకు ముందుకు కొనసాగించాలని సిపిఎం ఉదయగిరి డివిజన్ నాయకుడు కాకు వెంకటయ్య కోరారు మేడే సందర్భంగా ఉదయగిరిలో బుధవారం జెండా ఆవిష్కరణ చేసి లాల్ సలాం చేశారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సుందరయ్య తన చివరి రక్తపు బొట్టు వరకు ఎర్రజెండాను దేశవ్యాప్తంగా రెపరెపలాడించారన్నారు ఆయన మన జిల్లా వాసి కావడం మనకు ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు అలాగే మే డే సందర్భంగా బస్టాండ్ సెంటర్ నందు ఆటో గ్యారేజ్ ఆర్టీసీ డిపో సిపిఎం కార్యాలయంలో జెండా ఎగరవేశారు మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఎంపీటీసీ కాకు విజయమ్మ సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య సిపిఎం ఉదయగిరి మండల అధ్యక్షులు షేక్ ఫర్ ది న్ భాష తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్సీపి నాయకులు ఇంటింట ప్రచారము



### జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు గాజుల తాజుద్దీన్

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:మండల కేంద్రమైన ఉదయగిరిలోని యూనియన్ రోడ్ పలు ప్రాంతాలలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు వైఎస్ఆర్సిపి పార్టీ ముదిరించిన కరపత్రాలను ఇంటింటికి అందజేసి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ధర్వేశ్ మోహిదీన్ ఎన్ డి కరీం బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# నేటి నుంచి సెలవులు సిడిపిఓ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వేసవి సెలవుల నేపథ్యంలో అంగన్వాడీలకు నీటి నుంచి సెలవులు ప్రారంభమైనట్లు ఉదయగిరి సిడిపిఓ పచ్చవ లావణ్య తెలిపారు ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకటి నుంచి ఈ నెల 15వ తేదీ వరకు లేదా 16 నుంచి 30వ తేదీ వరకు ఆయా అంగన్వాడి కార్యకర్తలు సెలవులు పెట్టుకుని వెసులుబాటు కల్పించామన్నారు అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో ఆలస్యం ఊహించకుండా సమయపాలన పాటించాలని సూచించారు

# వైసిపి యువత భారీ బైక్ ర్యాలీ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. పట్టణంలోని మేకపాటి గౌతమ రెడ్డి వ్యవసాయ కళాశాల నుంచి ఏబీఎన్ కాంపౌండ్ వరకు మేకపాటి అభినవ్ రెడ్డి సారధ్యంలో పట్టణంలో వెయ్యి మంది యువతతో బైకులతో ర్యాలీ నిర్వహించి కార్యక్రమంలో బస్టాండ్ సెంటర్లో యువ నాయకులు అభినవ్ రెడ్డి ప్రజలకు అందరికీ అభివాదం చేస్తూ భాణ సంచారంతో కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి ల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి ఎంపీపీ మూలే పద్మజ వినయ్ రెడ్డి మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి సర్పంచులు కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి గౌస్ ముదిన్ ఎంపీటీసీలు సయ్యద్ సుభాని గొల్లపల్లి తిరుపతి వాక్స్ బోర్డు డైరెక్టర్ ఎస్థాని మాజీ సర్పంచ్ మూల సుబ్బారెడ్డి అక్కుల్ రెడ్డి మండల సచివాలయ కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగల రెడ్డి పాల్గొన్నారు.

# హైలెవల్ కెనాల్ పూర్తి చేసేదే మేమే







**ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.**
**పదేళ్లు ఉండి మీరేం ఏం చేశారో ప్రజలందరికి తెలుసు**
**హైలెవల్ కెనాల్ ఆలోచన మా తండ్రి రాజమోహన్ రెడ్డిదే**
**సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలి**
**మర్రిపాడులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం**

మర్రిపాడు (ఇదినిజం ప్రతినిధి ):మెట్ట నియోజకవర్గాలకు సాగు, తాగునీటిని అందించే హైలెవల్ కెనాల్ పూర్తి చేసేది మేమేనని, ప్రజలందరికి జగనన్న మాటగా చెబుతున్నానని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలోనే పూర్తి చేస్తామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం మర్రిపాడు మండలం పెగళ్లపాడు, ఇర్లపాడు, నన్నువారిపల్లి, అల్లంపాడు పంచాయతీలలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేకపాటి పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులు ఇస్తూ ఎమ్మెల్యే మేకపాటికి ఆయా గ్రామాలలో ప్రచార కార్యక్రమాలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరులో 10 సంవత్సరాల పాటు నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా వ్యవహరించిన ఆనం రామనారాయణరెడ్డి గతంలో ఎందుకు హైలెవల్ కెనాల్ పనులను పూర్తి చేయలేకపోయారని సూటిగా ప్రశ్నిస్తున్నామని అన్నారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మా తండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి మెట్ట నియోజకవర్గాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగిందని, దీని ద్వారా ఉదయగరి నియోజకవర్గానికి సాగునీరు అందుతుందని తెలిపారని అన్నారు. మెనిఫెస్టోలో సైతం పెట్టించారని, సోమశిల ద్వారా మర్రిపాడుకు సాగునీటిని అందించాలని సూచించడంతో హైలెవల్ ఆలోచన చేశారని, నాలుగు నెలల వ్యవధిలోనే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించారని, అనంతరం ఆయన మరణించడంతో పనులు నిలిచిపోయాయని, మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో పనులు వేగం పుంజుకోవడంతో మా సోదరుడు దివంగత మంత్రి రెండవ విడత పనులను కూడా ప్రారంభించారని అన్నారు. హైలెవల్ కెనాల్ పనుల్లో వేగం తగ్గడానికి కారణం అప్పట్లో సరిగా భూ సేకరణ పనులు జరగక, నష్టపరిహారం అందించక ఇలాంటివి జరిగాయన్నారు. తాను శాసనసభ్యునిగా గెలుపొందిన అనంతరం ఆరు నెలల వ్యవధిలోనే భూసేకరణకు సంబంధించిన పనులను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఓ కొలిక్కి తీసుకొచ్చామని, త్వరలోనే భూసేకరణకు సంబంధించి రైతులు కోరిన విధంగా నష్టపరిహారం చెల్లించి పనులు చేపట్టే విధంగా చూస్తామని అన్నారు.హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేయడంతో వారి మన ప్రాంతం సస్యశ్యామలవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో అవినీతికి తావులేకుండా రూ.3.50 లక్షల కోట్లు ప్రతి కుటుంబానికి చేరాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం అందచేస్తున్న వాలంటీర్లపై ఆరోపణలు చేసి ఎన్నికల సమయంలో వారి సేవలను సైతం అడ్డుకున్నారని, ఇలాంటివన్ని చూస్తే చంద్రబాబునాయుడు మదిలో మళ్లీ జన్మభూమి కమిటీలను తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నారన్నారు. ప్రజలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఓట్లు వేయాలని, జగనన్న ఇచ్చిన మాట తప్పరనే నమ్మకం ప్రజలందరికి ఉందని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబునాయుడు రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, ఇంటింటి మహాలక్ష్మి లాంటి 600 పథకాలతో ప్రజల ముందుకు వచ్చి ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని, మళ్లీ మెనిఫెస్టోతో ముందుకు వస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. జగనన్న ప్రభుత్వం ప్రతి ఒక్కరికి మంచి జరిగిందని, మంచి జరిగి ఉంటే మాత్రం వైఎస్సార్సీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరుతున్నామని పేర్కొన్నారు.వైఎస్సార్సీపీ మెనిఫెస్టోను ప్రజలందరూ విశ్వసిస్తున్నారని, ప్రతిపక్ష టీడీపీ మెనిఫెస్టోను కూటమి పార్టీలే నమ్మడం లేదని, ప్రజలు ఎలా నమ్ముతారని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెవుల ప్రణవి, వైసీపీ జిల్లా ఎగ్జక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు యాదవ్,మండల వైసీపీ కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, జీసి ఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహనరెడ్డి, మన్నే దసరద రామిరెడ్డి మండలంలోని పంచాయితీ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మే డే వేడుకలు ఘనంగా



కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఘనంగా మేడే బిసంబరాలు. మే 1: ఈరోజు గైగొల్లపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ )మండల కార్యదర్శి భూక్య నరసింహ హాజరవడం జరిగింది, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంఘ భత్తుల ఉపేందర్ రెడ్డి జెండా ఎగరేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కార్యదర్శి భూక్య నరసింహ మాట్లాడుతూ కార్మికుల కర్షకుల తమ హక్కుల కోసం కార్మికులు తమ ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి ఎన్నో కార్మిక చట్టాలను తీసుకొచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గుండె పొంగు మల్లేష్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను సవరిస్తూ ప్రైవేటు కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడుతూ కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లా లింగయ్య మండల సమితి సభ్యులు కత్రోజ్ పాండురంగ చారి జిల్లాలాలు జిల్లా విజయ్ భూక్య శ్రీకాంత్ భూక్య శ్రీను గూడెపు మధు భూక్య సుందర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# అభివృద్ధి చేస్తా,ఆశీర్వదించండి.బహుజన్ సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి అయితరాజు అబ్బేందర్



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : బహుజన్ సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి అయితరాజు అబ్బేందర్ భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న కార్మికులకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,తనను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్ ను ఈదేశంలోనే అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని,సర్దార్ సర్వాయి పావన్న గౌడ్,చిట్యాల ఐలమ్మ,దొడ్డి కొమరయ్య,బెల్లి లలిత స్ఫూర్తితో రాజకీయల్లోకి వచ్చానని,నిరుద్యోగ సమస్యలు,కాలుష్యం కోరల్లో నియోజకవర్గం కొట్టుమీట్టుడుతుందని,అన్ని రంగాల్లో వెనకబాటుకు గత పాలకులు కారణం అయ్యారని,కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరోసారి అధికారంఇస్తేరాజ్యాంగాన్నిమార్చి,మనువాదాన్ని అమలు చేస్తారని ప్రజలు ఆలోచించాలని కోరారు,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారంటీల పేరుతో అమలు చేయడంలో విఫలం అయ్యారని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారాలని డిమాండ్ చేశారు,ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అత్యుత్తమ పాలనను అందించారని,తెలంగాణాలో బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కనకుంట్ల పాండు, జిల్లా ఉపాధ్యక్షులు బాసాని మహేందర్,జిల్లా కోశాధికారి కొరబోయిన పాండు,ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి గంధమల్ల లింగస్వామి,భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు బర్రె నగేష్,జిల్లా మహిళా నాయకురాలు బాకారం లావణ్య,సోషల్ మీడియా కన్వీనర్ చుక్క సుమన్, పోచంపల్లి మండల అధ్యక్షులు మీసాల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# మేడే సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :అఖిల భారత అసంఘత కార్మికుల ఆటో యూనియన్ ఆధ్వర్యం లో సఫిల్ గూడ లో మే డే సందర్భంగా సఫిల్ గూడ ఆటో స్టాండ్ దగ్గర జరిగిన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి,లు జెండా ఆవిష్కరణ చేసి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది స్టేట్ జనరల్ సేకరేట్రి సంపత్ రెడ్డి, ప్రసిడెంట్ తపెట్ల యాదగిరి, కనకయ్య, శ్రీకాంత్, బాబు, సీఎన్ జి బాబు, మల్లేష్, నాయకులు జి ఎన్ వి సతిష్ కుమార్, వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, వినోద్ యాదవ్, సంతోష్ రాందాస్, ఫరీద్, కన్నెమల నాగరాజు, పివి సత్యనారాయణ,సిరిగిరి రాజు, తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ లో 200 మంది యువకులు చేరిక



ఆర్మూర్ మే 01, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని మామిడి పల్లి లో యువకులు బీజేపీ లో చేరారు. బి అర్ ఎస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు పొచంపడ్ శ్రీను , ఫెండ్స్ యూత్ అధ్యక్షుడు శ్రీను అధ్వర్యంలో 200మంది బీజేపీ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి బీజేపీ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ మోడీ కి యువత బలం ఎక్కువగా ఉంది నేటి యువత అభివృద్ధి లో కీలకం అని ,యువతకి మంచి భవిష్యత్ బీజేపీ తో సాధ్యం అని అవినీతి రహిత పాలన బీజేపీ తో మాత్రం సాధ్యం ఆని విరి చేరికతో పట్టణంలో బీజేపీ మరింత పటిష్టంగా అయింది అని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ సెక్రెటరీ చిన్న రెడ్డి,తూర్పు రాజ్, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షుడు యామద్రి భాస్కర్, కంచెట్టీ గంగాధర్,తరుణ్,వంశీ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ను అభినందించిన ఐసిడబ్ల్యూఏ సంస్థ



ఆర్మూర్ మే 01, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఎస్ఎస్ సి ఫలితాలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులు ఈ. లక్ష్మి ప్రసన్న 10 జిపిఏ, బి.విష్ణు 9.8, కె .వైష్ణవి 9.8, యు ఎస్. దివ్య 9.8, ఆర్ .భార్గవి 9.8 జిపిఏ లు సాధించిన విద్యార్థుల ను ఐ సి డబ్ల్యూఎ (ఇస్సపల్లి చేయూత వెల్ఫేర్ అసోసియేషన్) తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. జగదీష్వర్ , ఎన్ వి.కృష్ణారెడ్డి, జె.కవిత, ఐ సి డబ్ల్యూ ఏ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీనివాస్, రాజేష్, జ్ఞానేశ్వర్ లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగస్తుల క్షేమమే నా లక్ష్యం




## ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య

వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఆర్టీసీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా ఎండలు ఎక్కువగా ఉండడంతో ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య సంక్షేమంలో స్థానిక ఆర్టీసీ ఉద్యోగస్తులకు ఆర్టీసీ బృందానికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.అనంతరం ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య మాట్లాడుతూ..... ఆర్టీసీ డ్రైవర్లు, ఆర్టీసీ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ క్షేమమే నా లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజినీరింగ్ దశరథ్ రావు, స్థానిక ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మేడే సంబరాలు



కూసుమంచి వాస్తవ తెలంగాణ: కూసుమంచి మండలం కూసుమంచి మండల కేంద్రంలోని సిఐటియు భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఈరోజు మే డే కార్యక్రమాన్ని ఉత్సాహపూరితంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కూసుమంచి లో జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాణం కృష్ణ జెండాను ఆవిష్కరించారు సిఐటియు మండల కార్యదర్శి పడిశాల శేషయ్య అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిఐటియు జిల్లా మాజీ నాయకులు తాళ్లూరి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో అన్ని రాష్ట్రాల్లో జిల్లాల్లో మేడే కార్యక్రమాన్ని కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆనాడు అమెరికా దేశంలో షికాగో నగరంలో కార్మికులు పని గంటల భారాన్ని తగ్గించాలని ఎనిమిది గంటల పని విధానం కావాలని పోరాడిన ఫలితంగా ఈనాడు మనం ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించు కొన్న మని అలాగే వారి స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా ప్రభుత్వాలు అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి కార్మికుల ఐక్యంగా కలిసి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల యూనియన్ అధ్యక్షులు పదరి శ్రీను, కార్యదర్శి అంతటి పుల్లయ్య , భూక్యా హుస్సేన్ మందా శీను చారి గారు వెంకన్న తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది తర్వాత బండ్ల ర్యాలీతో జూజల్ రావుపేట గ్రామం వెళ్లి అక్కడ గ్రామంలో కార్మికులతో కలిసి జెండాని ఆ గ్రామ నాయకుడు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు ఆ సందర్భంగా జిల్లా మండల నాయకులు ప్రసంగించారు

## గంగదేవి చెరువులో పూడిక తీసే కార్యక్రమాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి



కూసుమంచి వాస్తవ తెలంగాణ న్యూస్ : స్టేట్ టీం వారు (రాష్ట్ర ప్రత్యేక అధికారి శేషు కుమార్ మరియు జిల్లా ప్రత్యేక అధికారి ఆంజనేయులు ) క్షేత్రస్థాయిలో కూసుమంచి గ్రామంలో జరుగుతున్న గంగా దేవుని చెరువు పూడిక తీత పనులు తనిఖీ చేయడమైనది. పని వద్ద నీడ సౌకర్యం, మంచినీటి సదుపాయం, ప్రథమ చికిత్స పెట్టే, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పరిశీలించారు . శేష్ కుమార్ గారు కూలీలతో రోజుకి గరిష్ట వేతనం 300 రూపాయలు వచ్చే విధంగా పనిచేయాలని వారికి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ ( ఈ జి ఎస్) శిరీష గారు, ఏపీడి శ్రీదేవి గారు , ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి గారు, ఏపీఓ అప్పారావు గారు, ఈసీ కరుణ గారు, టి ఏ హరినాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి శంకర్ ఫీల్డ్ అసిస్టెంట్ తారాచంద్ గ్రామపంచాయతీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్మికులను ఘనంగా సన్మానించిన లయన్ నివేధన్ గుజరాతి



ఆర్మూర్, మే 01, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని జి జి ఫౌండేషన్ కార్యాలయంలో జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేధన్ గుజరాతి ఎం జె ఎఫ్ బుధవారం రోజున కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని 10 మంది కార్మికులకు ఘనంగా శాలువాతో సన్మానించి మెమోంటో ప్రదానంచేసి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. అనంతరం నివేదన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల పాత్ర అత్యంత గొప్పది కార్మికులు లేనిది ఏపని కూడా సజావుగా జరుగదు కాబట్టి అందరూ కూడా కార్మికులను గౌరవిస్తూ ప్రోత్సహిస్తూ ఎల్లపుడూ వారిని ఆదుకోనే ప్రయత్నంలో మనమందరం ముందు వుండాలి ఇట్టి కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆదర్శ్ మాజీ అధ్యక్షులు డిజే దయానంద్ జి జి ఫౌండేషన్ ప్రతినిధులు బెల్దారి శ్రీనివాస్, డిజె వికాస్, బాలు, శ్రీనివాస్ ,కైలాస్,వినోద్ మరియు వివిధ కార్మికులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా జెండా ఎగరేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం వాస్తవ తెలంగాణ :గాంధీచౌక్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ ఈరోజు కార్మిక దినోత్సవం సందర్భంగా గాంధీ చౌక్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో జండా ఎదిరించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,చేనేత,టెక్స్ టైల్ సహకార శాఖా మంత్రి వర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కార్మికుల కష్టార్జితం తోనే దేశ ప్రగతి ఆధారపడి ఉందని,కార్మికుల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కట్టుబడి ఉంది,కార్మిక సంఘాలు ఐ.ఎన్.టీ.యు.సీ, ఏ.ఐ.టీ.యు.సీ,సీ.ఐ.టీ.యు కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు , ఎర్నీ రామారావు, నాగాండ్ల దీపక్ చౌదరి, నరేష్, ఆటో యూనియన్ నాయకులు విప్లవ్ కుమార్ పటేల్, తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ వ్యతిరేక విధానాలకు మేడే జెండా పండుగ సంబరాలు



కూసుమంచి వాస్తవ తెలంగాణ: ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడే ను తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల నాయకులు గొర్రెపాటి వీరస్వామి జెండా ఎగరవేశారు అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. అమెరికా లోని చీకాగో నగరంలో కార్మికుల 20 గంటల వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా,8 గంటల పని దినానికై కార్మికులు ఐక్యంగా అనేక పోరాటాలు నిర్వహించారని, ఎందరో తమ ప్రాణాలను తృనప్రాయంగా అర్పించారని ఈ త్యాగాల ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా రోజుకు 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు. కార్మికుల హక్కులు సాధించాలంటే ప్రపంచంలో ఎక్కడైనా పోరాటం తప్ప మరో దగ్గర దారి లేదని అన్నారు. ఎర్రజెండా నీడలో కార్మికుల పోరాటం ఫలితంగా కార్మికులకు ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్, రక్షణ, విద్యా, వైద్యం సదుపాయం కల్పించబడిందని అన్నారు. కానీ నేడు భారతదేశంలో ఆర్ఎస్ఎస్-బీజేపీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి 43 కార్మిక చట్టాలను రద్దు చేసి,4 లేబర్ కోడ్లుగా మార్చిందని, రైతులపై నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతు నడ్డి విరుస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేసి, బడా పెట్టుబడిదారులకు ఈ దేశాన్ని గంపగుత్తగా అమ్మేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు ఈ దేశంలోని శ్రమనంత దోచిపెట్టడానికి మోడీ-షా ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. మోడీ అవలంబిస్తున్న ప్రజా, రైతు,కార్మిక వ్యతిరేక ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి దాని మిత్ర ప్రషాలను చిత్తుచిత్తుగా ఓడించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెప్ప రమేష్ మండల నాయకులు బింగి శ్రీను, సకినాల వెంకన్న, నందిపాటి గురవయ్య నందిపాటి వెంకటేష్ బిల్ల, ధర్మ బిక్షం, గురువయ్య, సురేష్, వెంకన్న, పుల్లయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికులకు అండగా ఉంటాం

– మేడే కార్యక్రమాల్లో రఘురాం రెడ్డి



ఖమ్మం: బతుకు దెరువు, కుటుంబ పోషణ కోసం చెమటోడ్చి శ్రమిస్తున్న కార్మికుల%శీ%దరి కీ అండగా ఉంటామని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘు రాం రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం లో సీపీఐ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ, నగరంలోని గాంధీ చౌక్ లో ఐఎన్టీయూసీ జెండాల ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ..రక్షణ చట్టాలు కచ్చితంగా అమలయ్యేలా, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకులు కొత్తా సీతారాములు, మద్దినేని స్వర్ణ కుమారి, ముదిరెడ్డీ నిరంజన్ రెడ్డి, ముస్తఫా, దీపక్ చౌదరి, కొప్పుల చంద్రశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘాల సమావేశంలో పాల్గొన్న ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి



ఆర్మూర్ మే 01, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని కుమ్మరి కులస్థులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి రానున్న పార్లమెంట్ ఎలెక్షన్లో కాంగ్రెస్ పార్టీకి, తాటిపత్రి జీవన్ రెడ్డి ని ఓటువేసి గెలిపిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ , మాజి మున్సిపల్ చైర్మన్ లు పండిత్ పవన్,సంజయ్ సింగ్ బబ్లూ ,ఆర్మూర్ పట్టణ అద్యక్షులు సాయి బాబా గౌడ్,జాంబీ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గొర్త దేవేందర్,కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి ,ఫాయిమ్ భాయ్ ,అల్లకొండ హరీష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపియం ఆద్వర్యంలో మేడే ఉత్సవాలు



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : శ్రమ దోపిడిని అరికట్టి సమాన వేతన హక్కుల కోసం నినదించేది కేవలం ఎర్ర జండానే అని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి అన్నారు. మేడే ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సిపియం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపియం మండల కార్యాలయంలో జండా ఆవిష్కరణ చేసి అనంతరం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికవర్గాన్ని సంఘటితం చేసి శ్రమ దోపిడిని ఎదిరించి పాలకవర్గాలపై పోరాట దిక్కారమవుతుంది ఎర్ర జండా అన్నారు. పెట్టుబడి దారులు శ్రామికవర్గాన్ని వివిధ రూపాల్లో మొసం చేస్తూ సంపదను కొద్ది మంది చేతుల్లోకి పోగేసుకుంటున్నారు. వ్యాపారవేత్తలు రాజకీయాల్లోకి ప్రవేశించి రాజకీయాలను వ్యాపారంగా మలుచుకుంటూ చట్టాలను తమకు అనుగునంగా చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మేడే స్ఫూర్తి తో కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని. నిత్యం చట్టసభల్లో ప్రజల పక్షాన మాట్లాడే సిపియం అభ్యర్థి యండి జహాంగీర్ ను గెలిపిస్తే పార్లమెంటులో పేదల సమస్యలపై మాట్లాడతాడని అన్నారు. ఈ సందర్భంగా సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,నాయకులు బోయిని ఆనంద్, గాదె నరేందర్, గొరిగె సోములు, కందుల హనుమంతు, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, బోగ సహదవ్, పాల్వంచ లక్ష్మి, పిట్టల శ్రీనివాస్, ఆముద ఆంజనేయులు, పాల్వంచ శంకర్, ఎర్ర కాటమయ్య, మెట్టు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శం



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ లి నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం మండల నాయకులు వేముల సైదులు అన్నారు. బుధవారం కక్కిరేణి గ్రామంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికులతో కలిసి మేడే కార్యక్రమం నిర్వహించిన అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య 111వ జయంతి కార్యక్రమాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలే తన బిడ్డలనుకొని ప్రజాసేవ కోసం పిల్లల్ని సైతం కనకుండా కడవరకు నమ్మిన సిద్ధాంతం కొరకు పోరాడిన కమ్యూనిస్టు నాయకుడు అనీ వారసత్వముగా గా వచ్చిన భూమిని సైతం ప్రజలకు పంచి పెట్టిన ప్రజా సేవకుడు ఎలాంటి ఆడంబరాలకు పోకుండా సైకిల్ పై పార్లమెంట్ కీ వెళ్లి ప్రజా సమస్యల పై ప్రశ్నించిన ప్రజా గొంతుకగా నిలిచి నేటి సమాజంలో అడుగడుగునా అవినీతి కమ్ముకున్న సమాజంలో సుందరయ్య నీ లాంటి నేతలు ఎందరయ్య"అని ప్రశ్నించారు వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య ,గ్రామ హామాలి సంఘం అధ్యక్షులు తెడ్ల బోర్ర య్యా , వేముల వెంకన్న , కోళ్ల గణేష్ , నల్ల ముత్తయ్య , బేక్కంటి రమేష్ , సైదులు , నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## కురుమ యాదవుల సంపూర్ణ మద్దతు ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ రఘురాం రెడ్డి గారికి తెలియజేశారు



ఖమ్మం వాస్తవ తెలంగాణ: కురుమ యాదవుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘు రాంరెడ్డి కే ఉంటుంది జిల్లా కురుమ, యాదవుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, సింగరేణి పి ఎస్ ఎస్ డైరెక్టర్ దేగల ఉపేందర్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య యాదవ్ తెలిపారు. బుధవారం నాడు సింగరేణి మండల కేంద్రంలో యాదవ ప్రముఖుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కురుమ యాదవులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయకపోగా కల్లబొల్లి మాటలతో, గతంలో జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో మాయమాటలతో మోసం చేసి ఓట్లు వేయించుకోవడం జరిగిందని , దాదాపు 50 లక్షల జనాభా ఉన్న కురుమ యాదవులకు కేవలం 3 లక్షల మందికి కంటి తుడుపుగా గొర్రెలు ఇప్పించి, అది కూడా దళారీలు, అధికార పార్టీ నాయకులు, అధికారులు కలిసి గొర్రెలు ఇప్పించడంలో మోసం చేయడం జరిగిందని విమర్శించారు. కురుమ యాదవులకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేసిందని, గొర్రెలకు భీమా చేయించింది, గొర్రెల సంఘాలు ఏర్పాటు చేసింది, ఎన్సీడీసీ స్కీముని ఏర్పాటు చేసింది, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరి కి ఒక లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా ఇప్పించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, బి ఆర్ఎస్ ప్రభుత్వంలో గత పథకాలు నెర వేర్చకపోగా వాటిని రద్దు చేసిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటేనే కురుమ యాదవులకు అభివృద్ధి జరుగుతుందని బి ఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే మురిగిపోయినట్లేనని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ నాయకులు దాసరి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ యువజన అధ్యక్షులు ఆవుల వెంకటేశ్వర్లు, బండారు మోహన్ రావు, పచ్చిపాల వెంకట్ యాదవ్, మద్దె బోయిన మల్లేష్ , పచ్చిపాల యుగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.Štate 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850